# 2011 రాశిఫలాలు

## కర్కాటకం

**జనవరి** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. బంధువులను, సన్నిహితులను కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు. నామమాత్రపు విజయాలు సాధిస్తారు. అస్తవ్యస్తంగానున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు. నష్టాలను ఆదిలోనే వారించగలుగుతారు. ఆత్యాశకు పోరు కలిగిన దానితోనే తృప్తిపడతారు. కుటుంబ వ్యవహారాలు సైతం సానుకూలంగా ఉంటాయి.వాహనయోగ సూచన. నూతన ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండి. నిత్యం రుద్రకవచం పఠించండి.

**ఫిబ్రవరి** రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. న్యాయ నిపుణుల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. విహారయాత్రలకు గాను తేదీలను ఖరారు చేసుకుంటారు. మీ నడవడికి సూటిగా ఉంటుంది. మీ పై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు. ఆర్థిక విలువైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలలో కొంత సందిగ్ధత, స్తబ్ధత చోటు చేసుకుంటాయి. నూతన ప్రణాళికలను రూపొందించుకుంటారు.

MULUGU.COM

**మార్చి** ఈ మాసం సుదూరప్రాంత ప్రయాణాలలో ముఖ్యమైన వ్యవహారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. కుటుంబ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికి గాను కావలసిన సలహాలను, సూచనలను పెద్దల నుండి అందుకుంటారు. మారుతున్న కాలానికి అను గుణంగా మీరూ.. మార్పును కోరుకుంటారు. నిష్కారణమైన తగాదాలు అపనిందలు తప్పకపోవచ్చు. జీవితభాగస్వామితో వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. మిత్ర బృందంలోనికి కొత్త వారికి చోటు కల్పిస్తారు. నిత్యం గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**ఏప్రిల్** ఇతరుల అతి జోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి. అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తారు. పుణ్యక్షేత్రముల సందర్శన, ఆధ్యాత్మిక కార్యక్రమముల నిర్వహణ, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెచ్చే తుంటరి వర్గం పట్ల అప్రమత్తంగా ఉండండి. బరువు బాధ్యతలకు దూరంగా కొంతకాలం ఒంటరిగా కాలం గడపాలనుకొంటారు. సూర్యగ్రహణ సంబంధిత జాగ్రత్తలు పాటించండి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇరుగుపొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగిన సంఘటనలు కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగచేస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. సాంకేతిక వైద్యరంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రజాదరణను, ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి. తెలివితేటలకు పదునుపెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడతారు. గత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు. గతంలో మీ వలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమై నప్పుడు అందుబాటులో ఉండకపోవటం వంటి సంఘటనలను గ్రహస్థితి సూచిస్తోంది.

**జూన్** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి. సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడతారు. ఉద్యోగములలో బదిలీవేటు వున్నా..... ఉన్నత పదవీప్రాప్తి సూచనలు ఉన్నాయి. అన్నీ సానుకూలంగా ఉన్నా... ఆంతరంగిక భయం వీడదు. నిత్యం హనుమాన్ చాలీసా పారాయణ చేయడం చెప్పదగిన సూచన.

**జూలై** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గం వారు సకాలంలో అందుబాటులో లేకపోవడం లోటుగా పరిణమిస్తుంది. మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. వాయిదాలలో ఉన్న కోర్టు కేసులు అనుకూలమైన మలుపు తిరుగుతాయి. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది. నిత్యం తెల్లజిల్లేడు వత్తులతోత గణపతి సన్నిధిలో దీపారాధన చేయడం చెప్పదగినది.

**ఆగస్టు** వాయిదా పడుతూ వస్తున్న విషయాలలో తెగించి నిర్ణయాలను తీసుకుంటారు. సాంప్రదా యాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మంచి వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందడానికి కావలసిన విధంగా నడచుకుంటారు. పరపతి కలిగిన సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులతో సంప్రదింపులు జరిపి లాభపడతారు. సంతాన ఆవసరాలపైన దృష్టిని సారిస్తారు. వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగు వసతులు కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** ఈ మాసం చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది. మీకు నచ్చిన వ్యక్తులతో ఆనందంగా గడుపుతారు. ఆర్ధిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. సోదరులు,మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. వివాహ ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. శ్వేతార్కగణపతిని పూజించడం శ్రేయోదాయకం. వ్యాపార విస్తరణకు గాను చేపట్టే చర్యలు కలిసి వస్తాయి.

**అక్టోబరు** ఈ మాసం అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు. కోప తాపాలకు దూరంగా వుండండి. అరటినార వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి ప్రతి రోజు దీపారాధన చేయటం అన్ని విధాలా శ్రేయస్కరం. బంధువులు, మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. కొత్త ఉద్యోగ అవకాశాలు లాభిస్తాయి. నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంతతి విషయమై చింతించ వలసిన అవసరము లేదని గ్రహించి ఊపిరి పీల్చుకుంటారు. ఎలర్జీ,అజీర్తి వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండటం చెప్పదగిన సూచన. మొండి పట్టుదల ఉపకరించేది కాదని గ్రహించండి.

**నవంబరు** ఈ మాసం నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. ఎంతసేపూ ఎదుటివారు మీకు హితవు చెప్పడమేగానీ, కనీసం మీరు చెప్పేది ఆసాంతం వినని వ్యక్తుల వలన చికాకు కలుగుతుంది. గతంలో అమ్మే ఉద్దేశ్యంతో కొనే స్థలాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడతారు. ఈ విషయమై కుటుంబ సభ్యులతో సమాలోచనలు సాగిస్తారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు గానీ, అనుకూల ఫలితాలను అందుకోలేరు. రొటీన్ సంతకాలు, అగ్రిమెంట్లు, ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో ఆలోచించి నిదానంగా, నింపాదిగా వ్యవహరించండి. ప్రతివిషయాన్ని కీడెంచి, మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు.

**డిసెంబరు** ఈ మాసం కారణంగా చిన్నచిన్న పనులకు కూడా ఎక్కువగా శ్రమించవలసి వస్తుంది. ఆశ్చర్యకరమైన విషయాలను తెలుసుకుంటారు. ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. ఖర్చులు బరువుగా పరిణమిస్తాయి. నూతన ఆదాయ మార్గాలను ఈ క్రమంలో అన్వేషిస్తారు. కీలక విషయాలలో గోప్యతను పాటించడం ఎంతైనా అవసరం. మీ సలహాలు, సూచనలు కోరుతూ... ఇతరులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. మీరు కూడా వారికి సవ్యమైన సూచనలను అందించగలుగుతారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది.

Copyright © 2011 mulugu.com All Rights Reserved